www.suryaa.com

# సూర్య

## రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 30 జూన్ 2024

పేజీలు : 8


## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం  అభివృద్ధి పనులకు శంకుస్థాపన



### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూన్ 29 ) : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ప్రజలకు కావాల్సిన వసతులు కల్పించడమే తమ లక్ష్యం అని పేర్కోన్నారు. గ్రామాల అభివృద్ధి విషయంలో సర్ధుకుపోయే ప్రసక్తే లేదని ప్రజల అవసరాలకు అనుకులంగా అన్ని మౌళిక సదుపాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పింస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు.

### పర్యావరణ పర్యాటక అభివృద్ధిలో భాగంగా పేదలకు

# ఉపాధి అవకాశాలు కలిగేలా ఉండాలి...

- జిల్లాలో పర్యవరణ పర్యాటక అభివృద్ధి స్వచ్ఛ దర్శన్ పథకం ద్వారా రూ.110 కోట్లు మంజూరు
- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- పర్యాటక ప్రాంత అభివృద్ధిలో స్థానికులకు అవకాశలు ఉండాలి
- చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- అనంతగిరి పర్యాటక అభివృద్దిపై చేపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్29):పర్యావరణ పర్యాటక అభివృద్ధిలో భాగంగా పేదలకు ఉపాధి అవకాశాలు కలిగేలా ఉండాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని స్టేట్ ఛాంబర్ లో అనంతగిరి పర్యాటక అభివృద్ధిపై చేపట్టాల్సిన పనులపై అటవీ, దేవాదాయ, మిషన్ భగీరథ, భూగర్భ జలాల, మున్సిపల్ విభాగాల అధికారులతో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లతో కలిసి ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో పర్యావరణ పర్యాటక అభివృద్ధికి స్వచ్ఛ దర్శన్ పథకం కింద 110 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఇట్టి నిధులతో 213 ఎకరాల్లో పనులు చేపట్టేందుకు ప్రణాళికల రూపొందించారని ఆయన తెలిపారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి నిధులు వృధా చేయకుండా అవసరమైన పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఖర్చుతో చేపడుతున్న పనులతో పేదలకు ఉపాధి కలిగేలా ఉండాలని అదేవిధంగా ఆదాయ వనరులపై నివేదిక రూపొందించాలని ఆయన సూచించారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా చెట్లను ఎక్కువగా తొలగించకుండా అభివృద్ధి పరచాలని తెలిపారు. ఏ ప్రాజెక్టులకు ఎంతెంత ఖర్చు పెడతారో స్పష్టమైన నివేదికలను అందించాలని సభాపతి సూచించారు. గతంలోనే పర్యాటక అభివృద్ధికి 225 కోట్లు మంజూరైనప్పటికీ 25 కోట్లతోనే అభివృద్ధి పనులు చేశారని ఆయన తెలిపారు. పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవ వల్ల కోట్ పల్లి ప్రాజెక్టు లో బోటింగ్ చేయడం వల్ల పర్యాటకుల సందడి పెరిగిందని , దీనివల్ల స్థానికులకు ఉపాధితోపాటు హైదరాబాదు నుండి వికారాబాద్ వరకు రహదారులకు ఇరువైపులా ఎన్నో హోటల్లు వెలిశాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యాటక ప్రాంత అభివృద్ధిలో భాగంగా స్థానికులకు పూర్తిస్థాయిలో ఉపాధి అవకాశాలు ఉండాలన్నారు. పర్యాటక ప్రాంత అభివృద్ధితో జిల్లాలోని పలు ప్రాంతాలు వృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. మిగతా 2లో

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

★ఎస్పీ కె.నారాయణ రెడ్డి ★పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన ఎస్పీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్29):ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పక ఉంటుందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.సుధీర్గ కాలంగా పోలీస్ డిపార్ట్మెంట్ కు సేవలు అందించి శనివారం పదవీ విరమణ పొందిన సబ్ ఇన్స్పెక్టర్ లు ఎం.హతీరామ్, ఏ. నర్సింహులు,ఎండి.యునుస్‌లను ఆయన ఆధ్వర్యంలో శాలువా, జ్ఞాపికలతో సత్కరించి భాజా భజయింత్రులతో ఘనంగా వీడ్కోలు పలికారు.పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు సబ్ ఇన్స్పెక్టర్ అధికారులు ఎం.హతీరామ్ 1989 సంవత్సరం లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో , ఏ. నర్సింహులు 1989 సంవత్సరం లో ఉమ్మడి మెదక్ జిల్లాలో మరియు ఎండి.యునుస్ 1984 సంవత్సరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పోలీస్ డిపార్ట్మెంట్ నందు పోలీస్ కానిస్టేబుల్ గా భర్తీ అయి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ మరియు ఎస్ఐలుగా పదోన్నతి పొంది పోలీస్ డిపార్ట్మెంట్ నందు పలు రకాలుగా విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ....ప్రతి ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది తప్పక ఉంటుంది, ముగ్గురు అధికారులు విధుల పట్ల అంకిత భావముతో ఉండి వారి యొక్క పూర్తి సర్వీస్ కాలములో ఎటువంటి రిమార్క్స్ లేకుండా, సంపూర్ణ ఆరోగ్యముతో పదవీ విరమణ పొందడము అనేది గొప్ప విషయమన్నారు.తదుపరి జీవితమును కూడా తమ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషలతో గడపలని, పోలీసు శాఖ నుండి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ లను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి,తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి, ఏఆర్ డిఎస్పి వీరేశ్,,ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు,జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్,అధికారుల కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.






## పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలి : మాజీ మంత్రి సబితా రెడ్డి

### గుర్రం గూడ నుండి అల్మాస్‌గూడకు రోడ్డుకు మోక్షం



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 29):గుర్రం గూడ నుండి అల్మాస్గూడ కు పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి కోసం గత ప్రభుత్వం 250 కోట్లు మంజూరు చేయగా దాన్ని అడ్డుకోవద్దని స్థానిక ఎమ్మెల్యే ప్రస్తుత ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. మీరు చేసిన మేము చేసిన ప్రజల కోసమే ప్రజా సంక్షేమం కోసమే అని మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల కంటే ముందు ఎక్కడైతే అసంపూర్తిగా రోడ్డు పనులు మిగిలి ఉన్నాయో అట్టి పనులన్నీ పూర్తి చేయాలని ముఖ్యంగా గుర్రం గూడా నుండి అల్మాస్గూడ రోడ్డు వెడల్పు పనులు కూడా త్వరితగతిని ప్రారంభించి పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కారణంగా ఇట్టి పనులు నిలిచిపోవడం జరిగిందని గడ్డం ఎంక్లేవ్, అరవింద్ నగర్ ,శ్రీకృష్ణ నగర్, మారుతి నగర్, ఆదిత్య నగర్లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆమె పేర్కొన్నారు. ఇన్ని రోజులుగా మీరు పడ్డ అవస్థలకు క్షమాపణ కోరిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభా నూతనంగా నిర్మిస్తున్న కాలనీలను దృష్టిలో పెట్టుకొని రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి వ్యవస్థ పునరుద్ధరణకు నియోజకవర్గ అభివృద్ధి కోసం 250 కోట్లు మంజూరు చేయగా రాజకీయ దురుద్దేశంతో నేడు అట్టి నిధులను అడ్డుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి రఘు, అధికారులు కార్పొరేటర్లు నాయకులు మహిళ కార్పొరేటర్లు మహిళా నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి

## రూ.77.79 లక్షలతో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన





కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 29): మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధికి పనులకు రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి శ్రీకారం చుట్టారు.జిల్లా పరిషత్ నిధులు రూ.77.79 లక్షల నిధులతో శనివారం మండలంలోని లేమూర్‌లో సీసీ రోడ్డు రూ.10 లక్షలు, కందుకూరు మండంల కేంద్రంలో అండర్ డ్రైనేజి రూ.33 లక్షలు, సీసీ రోడ్డుకు రూ.17.32 లక్షలు, పులిమామిడి సీసీ రోడ్డు రూ.12.32 లక్షలు, ధన్నారం రూ.5.10 లక్షల నిధులతో ఎంపీపీ మంద జ్యోతిపాండు, జడ్పీటీజీ బొక్క జంగారెడ్డి,వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో సరిత, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, సరికొండ మల్లేష్, మాజీ అధ్యక్షుడు సబావత్ కృష్ణ నాయక్,కోరుపోలు రాణప్రతాప్‌రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, ఎంపీటీసీలు రాజమ్మ, రాజశేఖర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, వెంట్రామ్‌రెడ్డి, మిడుదల శేఖర్‌రెడ్డి, అందుగుల సత్యనారాయణ, సురసాని జైపాల్‌రెడ్డి, మూల హన్మంత్‌రెడ్డి, సరికొండ పాండు, ఆనేగౌని పాండుగౌడ్, విష్ణువర్ధన్‌రడ్డి, సాయిలు,సరికొండ జగన్, కొలను విజ్ఞేశ్వర్‌రెడ్డి,రహిమ్, గాదే కుమార్, యదయ్య, ప్రశాంత్‌కుమార్, జగదీష్, భాస్కర్, సత్యనారాయణరెడ్డి,ఏకుల మహేందర్,గణేష్ నాయక్, ఎడ్ల కృష్ణ, ఎగ్గిడి కృష్ణ, శ్రీనునాయక్, మధుకర్‌రెడ్డి, మహేందర్, పర్వతాలు,ధన్‌రాజ్ ముదిరాజ్, సుధాకర్, రత్నం, గుల్వి దేవేందర్, దర్శన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల పునర్విభజన పుణ్యమా అంటూ..

## నాలుగు మండలాల ప్రజలకు తప్పని ఇబ్బందులు

★ఆమనగల్లు,కడ్తాల్, తలకొండపల్లి మండలాలకు వివిధ సబ్ డివిజన్ కార్యాలయాలు షాద్‌నగర్‌లో

★మాడ్గుల మండల ప్రజలకు కోర్టు మినహా ఇబ్రహీంపట్నం, మన్నెగూడలో మిగతా డివిజన్ సేవలు

★ఆమనగల్లులో అన్ని సబ్ డివిజనల్ కార్యాలయాల ఏర్పాటుకు ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపి మల్లు రవిలు ప్రత్యేక చొరవచూపాలంటున్న స్థానికులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 29): పాలనా సౌలభ్యం కొరకు గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలను మహబూబ్‌నగర్ జిల్లా నుండి రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసింది. అయిదే అందుకనుగుణంగా వసతులు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలం కావడంతో నాలుగు మండలాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో ప్రజలకు అవసరమైన డివిజన్ కార్యాలయాలు ఏర్పాటుచేస్తామని గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామిలు ప్రస్తుతం వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ కార్యాలయం మినహా రాజస్వ మండలాధికారి, ఏసిపి కార్యాలయం, ఆర్టీఏ, ట్రేజరరి తదితరాలు కార్యాలయాల హామి నేటికి నీటిమూటలుగానే మిగిలిపోయి ప్రజలు ఆయా కార్యాలయాల పనులకు దూరప్రాంతాలకు వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తున్నది. గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పునర్విభజనలో భాగంగా నూతనంగా ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లోని పలు గ్రామాలను కలిపి కడ్తాల్ మండలంగా ఏర్పాటుచేయగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న మాడ్గుల, తలకొండపల్లి, ఆమనగల్లు, కడ్తాల్ మండలాలను రంగారెడ్డి జిల్లాలో విలీనం చేశారు. అంతకుముందు కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో మూడు మండలాల ప్రజలకు వివిధ డివిజన్ కార్యాలయాలు అందుబాటులో ఉండేవి. తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల్, ఆమనగల్లు మండలాలను రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసినందున ఆమనగల్లు మండల కేంద్రంలో వివిధ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటుచేయాలని అప్పట్లో ప్రజలు కోరారు. పునర్విభజన అనంతరం కడ్తాల్, తలకొండపల్లి, ఆమనగల్లు మండలాలను కందుకూరు ఆర్డీఓ పరిధిలో చేర్చగా మాడ్గుల మండలాన్ని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ పరిధిలో చేర్చారు. తలకొండపల్లి, ఆమనగల్లు , కడ్తాల్ మండలాలకు సబ్ ట్రెజరీ, సబ్ రిజిస్ట్రార్ మహేశ్వరానికి వెళ్తుండగా మాడ్గుల మండల ప్రజలు ఆయా కార్యాలయాల సేవలకు ఇబ్రహీంపట్నంకు వెళ్ళాల్సి వస్తున్నది. ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల ప్రజలకు పోలీసుశాఖ ఏసిపి కార్యాలయం, ఆర్టీఓ కార్యాలయ సేవలకు షాద్‌నగర్‌లో ఉండగా మాడ్గుల మండలానికి ఏసిపి కార్యాలయానికి ఇబ్రహీంపట్నం, ఆర్టీ కార్యాలయ సేవల కొరకు రంగారెడ్డి జిల్లా మన్నెగూడకు వెళ్ళాల్సి వస్తున్నది. కల్వకుర్తి నియోజకవర్గంలోని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసిన నాలుగు మండలాల ప్రజలకు అవసరమైన ఒక్కో సబ్ డివిజన్ కార్యాలయం ఒక్కోచోట ఉండడంతో నాలుగు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు మండలాల ప్రజలు వివిధ పనులపై సబ్ డివిజనల్ కార్యాలయాలకు వెళ్ళాలంటే ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆమనగల్లు పట్టణంలో అన్ని డివిజనల్ కార్యాలయాలను ఏర్పాటుచేయాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు. జిల్లాల పునర్విభజన అనంతరం ఒక్క ఫస్ట్‌క్లాస్ మెజిస్టేట్ కోర్టుతో పాటు వ్యవసాయశాఖ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటుచేయగా మిగతా సబ్ డివిజన్ కార్యాలయాలను విస్మరించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా వుండగా ఆమనగల్లు మండల కేంద్రంలో సబ్ డివిజనల్ కార్యాలయాల ఏర్పాటుకు స్థానికంగా బిఆర్ఎస్, బిజెపిల మధ్య సఖ్యత లేకపోవడమే కారణమని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి లు ప్రత్యేక చొరవచూపి ఆమనగల్లు మండల కేంద్రంలో సబ్ డివిజనల్ కార్యాలయాలతో పాటు చిరు వ్యాపారులు, నిరుద్యోగుల ప్రయోజనార్థం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కృషిచేయాలని ఆయా మండలాల ప్రజలు, చిరువ్యాపారులు, నిరుద్యోగులు కోరుతున్నారు.

# మాలల స్మశాన వాటికకు మోక్షం ఎప్పుడు....?

★స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఆలోచించండి

★ఎన్నెన్నో సార్లు హామీలు ఇచ్చిన పనులు జరగడం లేదు....?



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 29): బాలాపూర్ మాలల స్మశాన వాటికలో సౌఖరాలకు నిధులు మోక్షం ఎప్పుడు... ప్రజా ప్రతినిధులకు అధికారులకు విడివిడిగా ఎన్నోసార్లు విన్నవించడం జరిగిందని ఎస్సీ ఆర్పీఎస్ ప్రధాన కార్యదర్శి గుండె నాగార్జున బాబు అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ మండలం బాలాపూర్ గ్రామంలో మాలలకు సంబంధించిన బస్తీలో సమస్యలు స్మశాన వాటికలో వసతులు రోడ్డు లైట్లు బాత్రూంలు బొరు కొరకు దాదాపు 2017 సం.. నుండి ప్రజాప్రతినిధులకు ఎమ్మార్వో బడంగ్పేట్ కార్పొరేషన్ లోని పాత కమిషనర్లకు మరి కొత్త కమిషనర్లకు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డికి ప్రస్తుత డిప్యూటీ మేయర్ మాజీ వైస్ చైర్మన్ కి ప్రస్తుత కార్పొరేటర్లు ఎర్ర మహేశ్వరి జైహింద్ కి 17వ వార్డు కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి వాళ్లకు విడివిడిగా సమస్యలపై ఎన్నోసార్లు విన్నవించడం జరిగిందినీ పేర్కొన్నారు. కానీ ఎలాంటి పనులు జరగలేదని ఆయన ఆరోపించారు. శనివారం మళ్లీ ఎస్సీ ఆర్ సి ఎస్ ప్రధాన కార్యదర్శి గుండె రాఘవేందర్ బాబు ఆధ్వర్యం లో మరొకసారి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కి కార్పొరేషన్ కార్పొరేటర్ 17వ కార్పొరేటర్ కు విన్నవించారు.వారు సానుకూలంగా స్పందించి ఈ విషయమై జరగబోవు కౌన్సిల్ మీటింగ్ లో చర్చించి వచ్చే 2024 జూలై 31 వరకు రోడ్డు బోరు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సిఆర్పిఎస్ సంఘం అధ్యక్షులు గుండె నాగార్జున బాబు, ఎస్ఆర్పిఎస్ అధ్యక్షులు గుండె రాఘవేంద్ర బాబు, మాజీ వ్యవస్థాపక అధ్యక్షులు దయానంద్, మాజీ అధ్యక్షులు నాలుక సూర్యప్రకాష్, కోశాధికారి పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ నాలిక శివకుమార్, మర్రి మహేష్ కుమార్, సంఘం సభ్యులు మాజీ ఉపాధ్యక్షులు గుండె గణేష్ బాబు, సంఘం సభ్యులు మర్రి సాయికుమార్, 15వ వార్డు కాంటెస్టెడ్ కార్పొరేటర్ తెలంగాణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బాల లింగాన్ని జంగయ్య, మాలల సభ్యులు కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మంచి గాయకుడిని కోల్పోయింది

★రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 29): తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయి చందు మృతి చెంది సంవత్సరం గడిచిన నేపథ్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఘన నివాళి అర్పించారు. శనివారం నాడు హస్తినాపురం జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ నంద తెలంగాణ ఉద్యమ గాయకుడు కీర్తిశేషులు సాయిచంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు ఇలీబిట్చర్ఖు జూడ సునీత బాలరాజ్, సంరెడ్డి వెంకటరెడ్డి, అవినాష్ భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పర్యాటక అభివృద్ధిలో భాగంగా పేదలకు

## ఉపాధి అవకాశాలు కలిగేలా ఉండాలి...

**మొదటిపేజీ తరువాయి...** జిల్లాలోని అనంతగిరి ప్రాంత అభివృద్ధి తో పాటు కోట్ పల్లి, సర్పన్ పల్లి , శివసాగర్ , లక్నాపూర్ ప్రాజెక్టులు, దామగుండం ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.పర్యావరణ పర్యాటక అభివృద్ధిలో భాగంగా చేపట్టే వివిధ పనుల వివరాలను ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ మేనేజర్ సుమతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ జిల్లా అధికారి రేణుక, ఇఇ సుందర్, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డివైఎస్ఓ హనుమంతరావు, మత్స శాఖ అధికారి సౌజన్య, దేవాదాయ శాఖ అధికారి నరేందర్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# హిందు మనోభావాలను దెబ్బతీస్తే

## సహించేది లేదు....అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 29): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు హిందూ మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు శనివారం హిందూ మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదని ధర్నా చేస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు అందేల శ్రీరాములు యాదవ్ హెచ్చరించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్థానిక కార్పొరేటర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ లోని 28వ డివిజన్ సంబంధించిన సప్తగిరి కాలనీవాసులందరూ కలిసి వార్పు స్థలంలో వినాయక మండపాన్ని నిర్మించుకున్నారు, ఈ మండపంలోగణేష్, దుర్గామాత దేవి నవరాత్రులు మహాశివరాత్రి జాగరణ వంటి కార్యక్రమాలు కాలనీవాసులందరూ కలిసి గత కొన్ని సంవత్సరాలగా జరుపుకుంటూ వస్తున్నారని ఈ తరుణంలో కాలనీవాసులు మొన్న జరిగిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపడంతో వారిపై మేయర్ మరియు స్థానిక 28వ డివిజన్ కార్పొరేటర్ కుట్రపని ఇట్టి పార్థ స్థలాన్ని ఖచ్చితంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అధికారులపై ఒత్తిడి చేయడంతో నిన్న మధ్యాహ్నం హుటాహుటిన కమిషనర్ ఎవరికీ ఎలాంటి ఆర్డర్ చూపెట్టకుండా సమాచారం లేకుండా పోలీసు బందోబస్తుతో వచ్చి వినాయకుని మండపాన్ని కూల్చివేయడం వేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని అనగా శనివారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కమిషన్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు కాలనీవాసులతో కలిసి పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఇక్కడున్న కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితి ప్రజాప్రతినిధులకు సూచిస్తూ ఎన్నికల అప్పుడే మనం రాజకీయం చేద్దాం ఎన్నికలు అయిపోగానే అందరిని కలుపుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలి కానీ మా పార్టీలు వస్తేనే మీకు రోడ్లు వేస్తాం నీళ్లు ఇస్తాం అభివృద్ధి చేస్తాం అనే మాటలు మంచివి కావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, రామా సంజీవరెడ్డి, నడికుడ యాదగిరి, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి,గూడెపు ఇంద్రసేన, మాధురి వీర కర్ణ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, రామిరెడ్డి, గుండె నాగార్జున, లాలం సందీప్, రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్, శ్రీశైలం, నర్సింగ్ యాదవ్, కే. భాస్కర్, సతీష్, ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ శ్రేణులు, కార్యకర్తలు యువకులు అభిమానులు కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు ప్రధాని నరేంద్రమోది కృషి చేశారు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవ రెడ్డి
- శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూన్29)ః శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు ప్రధాని నరేంద్రమోది కృషి చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవ రెడ్డి అన్నారు. ఒక దేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని ఉండాలనే నినాదంతో చలో కాశ్మీర్ పిలుపునిచ్చి కాశ్మీర్ వెళ్లి జైల్లోనే బలిదానం అయిన జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి జూన్ 23 నుండి మొదలుకొని వారి జయంతి జులై 6 వరకు జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం చెట్లు నాటే కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కోర్టు ఎదుట గల కాలనీ ( భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయ ప్రాంతం) లో వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు కోకట్ మాధవ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనలో భాగంగా ఆర్టికల్ 370 తొలగించడం ద్వారా కాశ్మీర్ ను పూర్తిగా భారత దేశంలో బాగంగా మార్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కిందని, దేశ ఐక్యత కోసం పోరాడిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం చెట్లు నాటడం ప్రారంభించడం జరిగిందని ఇది జులై 6 శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి నాడు అన్ని పోలింగు బూతులలో చెట్లు నాటే కార్యక్రమం వరకు కొనసాగుతుందని తెలిపారు.దీనికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలుపంచుకోవడం ద్వారా వారికి ఘనంగా నివాళులర్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు పాండు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాములు, వివేకానంద రెడ్డి, రాజేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి భూస శ్రీకాంత్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శిరీష ,జిల్లా యువమోర్చా అధ్యక్షులు చరణ్ రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి యాదగిరి,ధారూర్ మండల అధ్యక్షులు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలి

- ప్రతి వాహనదారుడు పత్రాలు సరిగ్గా ఉంచుకోవాలి
- బైక్ నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి
- పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి



వాహనదారులతో మాట్లాడుతున్న పరిగి డిఎస్పి కరుణ సాగర్ రెడ్డి.

పరిగి,మేజర్ న్యూస్ (జూన్ 29)ః వాహనదారులు రోడ్డుపై వాహనాలపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వాహనాలను డ్రైవ్ చేయాలని పరిగి డిఎస్పి కరుణ సాగర్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పరిగి పట్టణంలోని పరిగి బస్ డిపో ముందు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారుల ఉద్దేశించి పరిగి డిఎస్పి కరుణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ... వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ప్రతి వాహనా దారుడు వాహనానికి ఇన్సూరెన్స్ ఉండాలని పేర్కొన్నారు. బైక్పై త్రిబుల్ రైడింగ్ చేయకూడదని సూచించారు. వాహనాలను డ్రైవ్ చేస్తున్న సమయంలో సెల్ ఫోన్లు మాట్లాడటం కానీ, మద్యం సేవించి డ్రైవ్ చేయడం కానీ చేయకూడదని హెచ్చరించారు. అలా చేయడం వల్ల మనకు గానీ ఎదురుగా వచ్చే వాహనాల్లో గాని ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రమాదంలో ఏదైనా జరిగిన ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు రోడ్డున పడతాయని వివరించారు. మన కుటుంబాల గురించి వాహనాలను డ్రైవ్ చేయాలని సూచించారు. బైక్ నడిపే ప్రతి వాన దారుడు లైసెన్స్ కలిగి ఉండాలని అదేవిధంగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. మైనర్లకు బైకులు ఇచ్చినట్లయితే వారి తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రయాణం చేస్తున్న సమయంలో ఓవర్టేక్ చేయడం గాని అదేవిధంగా ఓవర్ స్పీడ్ నడపడం గాని కరెక్ట్ కాదని పేర్కొన్నారు. ప్రయాణం ప్రారంభించినప్పుడు గమ్యస్థానానికి చేరుకోవాలని ఆ విధంగా నిదానంగా డ్రైవ్ చేసుకుంటూ గమ్యం చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్, ఎస్సై సంతోష్ ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

- కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 29): దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో, పట్టుదలతో ముందుకు సాగాలని కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 30న వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక కొడంగల్ డివిజన్ మహాసభ కరపత్రాలను శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దివ్యాంగులు వారికి కల్పించిన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులకు కల్పించిన చట్టాలను అమలు చేస్తామని, దివ్యాంగుల పట్ల ఎవరైనా అనుచితంగా మాట్లాడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగులను సకలాంగులతో సమానంగా చూడాలన్నారు. సమాజంలో గౌరవంగా జీవించేందుకు దివ్యాంగులు వారి తెలివితేటలతో ముందుకు సాగాలన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే పోలీసులకు సమాచారం అందిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల జిల్లా అధ్యక్షుడు దశరథ్, మండల అధ్యక్షురాలు సావిత్రమ్మ, ఉపాధ్యక్షుడు అనిమేశ్, మండల కార్యదర్శి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకం అమలుకు రైతుల సలహాలు సూచనలు తప్పనిసరి.రాజేందర్ రెడ్డి



కీసర, మేజర్ న్యూస్( జూన్, 29): రైతు భరోసా పథకం అమలు కు రైతుల సలహాలు సూచనలు తప్పనిసరని మేడ్చల్ జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కీసర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో కీసర సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశము ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రైతు భరోసా పథకం అమలు పరుచుటకు రైతుల సలహాలు, సూచనలు మండల రైతుల నుండి తీసుకోవటం జరిగిందన్నారు. కార్యక్రమంలో చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పన్నాల బుచ్చి రెడ్డి , డైరెక్టర్లు మాలోత్ ధర్మా , మచ్చాని మల్లేష్ , బిట్ల అమరావతి , కందాడి పోచి రెడ్డి , కౌకుట్ల చిన్న అంజిరెడ్డి , కామసాని మల్లారెడ్డి , మాది రెడ్డి భూపాల్ రెడ్డి సి ఈ ఓ పి.కిష్టా రెడ్డి , మండల రైతులు పాల్గొన్నారు.

## గాయకుడు సాయిచంద్ మృతి తీరని లోటు



సాయిచంద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అంబేడ్కర్ సంఘం నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 29): ప్రముఖ జానపద కళాకారుడు, తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సాయిచంద్ మౌర్య మృతి తీరని లోటని అంబేడ్కర్ యువజన సంఘం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు అన్నారు. శనివారం సాయిచంద్ వర్ధంతి సందర్భంగా కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిచంద్ ఆటపాటలు, మాటలతో తెలంగాణ ఉద్యమంలో క్రీయాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అంబేడ్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నిరక్షరాస్యులను చైతన్యం చేశారని కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, అంబేడ్కర్ సంఘం నాయకులు హన్మంతు, సాయిలు, జగన్, యేసు, వెంకట్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగలున్నారు..జాగ్రత్త.



పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 29)ః మండల పరిధిలోని కంకల్ గ్రామంలో గుర్తు తెలియని దుండగులు గొర్రెలను అపహరించినట్లు స్థానిక ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపారు. కంకల్ గ్రామానికి చెందిన గొల్ల గాలయ్య పశువుల పాక నుండి ఏడు గొర్రె పొట్టేలు మూడు పిల్లలను అపహరించినట్లు తెలిపారు. కూలి పనులు వెతుక్కుంటూ వచ్చి గ్రామాలలో అంతర్రాష్ట్ర ముఠా దొంగతనాలు చేసే అవకాశం ఉందని అన్నారు. గతంలో కూడా ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగల ముఠా గొర్రెలను మేకలను ఎత్తుకెళ్లి హైదరాబాదులో అమ్మినట్లు తెలిపారు. పాడి రైతులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు తెలిపారు ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అపరిచితంగా తిరుగుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## ఎల్ఓసి అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ఎల్ఓసి అందజేస్తున్న స్పీకర్.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూన్29)ఃఅనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బంట్వారం మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన జి.నర్సింలుకు చికిత్స నిమిత్తం (సిఎంఆర్ఎఫ్) ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద వారి కుమారునికి 2,80,000 రూపాయల విలువ గల ఎల్ఓసిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

# పదవీ విరమణ అనంతరం కొత్త జీవితాన్ని ఆరంభించాలి

**★మాడ్గుల మండలపరిషత్ సూపరింటెండెంట్ సరస్వతి వీడ్కోలు సమావేశంలో ఎంపిపి పద్మారెడ్డి**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 29): వృత్తిధర్మాన్ని నెరవేర్చేందుకు కుటుంబానికి దూరంగా ఉదయం నుండి సాయంత్రం వరకు బిజి బిజీగా వుండే ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ అనంతరం ఇంటిల్లిపాదితో కలిసి ఆనందమయ జీవితాన్ని ఆరంభించాలని మాడ్గుల మండలపరిషత్ అధ్యక్షురాలు గౌరవరం పద్మారెడ్డి కోరారు. తానుకూడ గతంలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేశానని, ఉద్యోగ ధర్మం నెరవేర్చడానికి నిత్యం ఎన్ని ఒడిదుడుకులను అధిగమించాల్సివస్తుందో తెలుసుకున్నట్లు ఆమె వివరించారు. మాడ్గుల మండలపరిషత్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన డి. సరస్వతికి శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ పద్మావతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఎంపిపి పద్మారెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడ్గుల ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులు, కలకొండ ఎంపిటిసి సభ్యులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి, బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, చంద్రాయన్‌పల్లి తాజా మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, నాగిల్ల ఎంపిటిసి నారమ్మ, వివిధ శాఖల అధికారులు, పంచాయతి కార్యదర్శులు, ఉపాధిహామి ఏపిఓ, ఇ.సి, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సరస్వతి, సుధాకర్‌రావు దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపిపితో పాటు ఎంపిటిసిలు, మండల కోఆప్షన్ సభ్యులు, తాజా మాజీ సర్పంచ్‌లు, పంచాయతి కార్యదర్శులు మాట్లాడుతూ సూపరింటెండెంట్ సరస్వతి వృత్తిధర్మాన్ని నిర్వర్తించడంలో ఏలాంటి అలసత్వానికి తావులేకుండా నిత్యం విధులకు హాజరవుతూ ప్రభుత్వ ఉద్యోగులందరికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సూపరింటెండెంట్‌గానే కాకుండ ఇంచార్జ్ ఎంపిడిఓగా ఆమె ప్రజాసమస్యల పరిష్కారానికి చేసిన కృషి స్పూర్తిదాయకమన్నారు. అనంతరం సూపరింటెండెంట్ సరస్వతి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేసిన తాను సొంత మండలమైన మాడ్గులలో పదవీ విరమణ పొందడం ఆనందంగా ఉందన్నారు. విధి నిర్వాహణలో తనకు సహకరించిన ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వేజన్న, మిషన్‌భగీరథ ఏఇఇ గాలి శ్రీనివాస్, ఏపిఓ నర్సింగ్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ మాధవి, ఉపాధిహా మి ఇంజనీరంగ్ కన్సల్టెంట్ పల్లా తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల కార్యదర్శులు గోరటి మహేష్, బాణావత్ తిరుపతి, గడ్డం రవికుమార్‌రెడ్డి, శివకుమార్, పల్లేటి జంగయ్య, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు ముద్దం కృష్ణగౌడ్, లాలయ్య, జగన్, దశరథం, ఆదిమల్ల వెంకటయ్య, మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదేళ్లు గ్రామాలాభివృద్ధికి సహకరించిన ఎంపీటీసీలు

**-ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా -ఐదేళ్లు ఎంపీటీసీలతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉంది -ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి**





చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 29) ःఐదేళ్లు గ్రామాల అభివృద్ధికి ఎంపీటీసీలు, అధికారులు ఎంతో సహకరించారని ఎంపీపీ మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం చివరి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఐదేళ్లు చేసిన అభివృద్ధి పనులపై చర్చించుకున్నారు. అనంతరం ఎంపీటీసీలను శాలువాలు, పూలమాలలతో సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....పార్టీలు వేరైన గ్రామాల అభివృద్ధికి ఎంపీటీసీలందరూ సహకరించాలని తెలిపారు. అధికారులు సైతం బాగా పనిచేశారని కొనియాడారు. ఐదేళ్లు విద్యాభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకున్నామని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. మరోసారి భగవంతుడు అవకాశం ఇస్తే ప్రజలకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అధికారం ఉన్న లేకున్న ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్యలైన పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లాప్పుడు కృషి చేస్తానని, విద్య, వైద్యం బాగుంటే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఎంపీటీసీలందరూ తనకు ఎంతో సహకారం అందించారని,వారి సేవలను మరువలేనివని తెలిపారు. సర్వసభ్య సమావేశంలో పలు అంశాలను అధికారులు వెల్లడించారు. జీరో కరెంట్ బిల్లు రానివారు ప్రజాపాలన రశీదుతో ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ ఏఈ తెలిపారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో బాలికలను చేర్చుకోవడం లేదని హస్టల్ వార్డెన్ తెల్పడంతో ప్రధానోపాధ్యాయుడు ఖాజాపాషా స్పందించి తమ పాఠశాలలో చేర్చుకుంటామని, ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని చెప్పుతుందన్నారు. ఆదర్శ పాఠశాలలో నీటి సమస్య ఉందని మిషన్ భగీరథ అధికారుల దృష్టికి ఎంపీపీ తీసుకురావడంతో నల్లా కనెక్షన్ ద్వారా నీరు సరిపోవడం లేదని, బోరు మోటర్ కావాలని ఏఈ తెలిపారు. దేవరంపల్లి-ఆలూర్ పూర్తిగా గుంతలుగా మారిందని ఎంపీటీసీ నరేందర్ అధికారుల దృష్టికి తీసుకురాగా ఎంపీడీవో స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. స్కూల్, కళాశాల సమయానికి బస్సులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధనపు బస్సులు వేయించాలని ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈసమావేశంలో వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, ఎంపీడీవో హిమాబింధు, ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు, కావలి రవీందర్, కిష్టయ్య, సత్యనారాయణ, మాధవి, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# ఇర్విన్‌ను కొత్త మండలంగా ప్రకటించాలని బిజెపి నాయకుల నిరసన



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 29): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటిస్తూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికి నూతన మండల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవరిస్తుందని ఆరోపిస్తూ శనివారం బిజెపి మండల కార్యదర్శి మాదాసు వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు, గ్రామస్థులతో కలిసి చారకొండ-ఆమనగల్లు ప్రధాన రహదారిపై బైటాయించి కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. అనంతరం ఇర్విన్ కొత్తమండలంగా ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వనతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు ఇరివెంటి భూపేష్ చారి, దామర్ల అశోక్‌ప్రజాపతి, హరీష్ రెడ్డి, గుండె శ్రీశైలం, రాజురెడ్డి, జవాజి శంకర్, మాదాసు సత్యనారాయణ, బాతుక రమేష్, గణేష్, నరేష్, శేఖర్, రాజమోని మల్లేష్ , రాజు, శివ, శేఖర్, రాకేష్ , కొప్పుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఐదు రూపాయల క్యాంటీన్ ప్రారంభించాలి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 29) : శంషాబాద్ మున్సిపాలిటీ అంబేత్కర్ చౌరస్తాలో ప్రభూత్వం ఐదు రూపాయల భోజన క్యాంటీన్‌ను ప్రారంబించాలని సీపీఐ పార్టీ తరఫున సీపీఐ ఆద్వర్యంలో ఎమ్మేల్యే ప్రకాశ్ గౌడ్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎం దు కంటే శంషాబాద్ సెంటర్లో రోజువారి కూలీలు అడ్డా కూలీలు చుట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రయాణికులు ఎందరో వుంటారు. వారందరికీ ఈ ఐదు రూపాయల భోజన క్యాంటీన్ ద్వార మంచి భోజనం అందుతుందని ఈ సందర్బంగా సీపీఐ నాయకులు ఎమ్మేల్యే ప్రకాశ్ గౌడ్‌కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ మండల అధ్యక్షులు ప్రభు, మండల కార్యదర్శి నర్ర గిరి, జిల్లా సమితి సభ్యులు యాదగి తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ కార్మికులను తీర్థయాత్రలకు పంపిన డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ కార్పోరేషన్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు తాను అండగా ఉంటానని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ గ్రామానికి చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను సొంత ఖర్చుతో తీర్థయాత్రలకు డిప్యూటీ మేయర్ పంపించారు. ఈ సందర్భంగా తీర్థయాత్ర బస్సును డిప్యూటీ మేయర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి రోజు క్రమం తప్పకుండా పారిశుద్ధ్య సిబ్బంది తమ విధులను ఎలాంటి అవరోధాలు లేకుండా నిర్వహిస్తారన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారి ప్రాణాలను తెగించి పనులు చేస్తారన్నారు. అలాంటి వారికి కనీసం తన వంతుగా చేతనైన సాయం చేస్తున్నట్లు వివరించారు. కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు సాయిచంద్‌కు ఘన నివాళులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 29): తెలంగాణ రాష్ట్ర జానపద గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ మాజీ చైర్మన్, స్వర్గీయ సాయిచంద్‌కు ఎంఆర్‌పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. సాయిచంద్ ప్రథమ వర్ధంతి పురస్కరించుకుని శనివారం కందుకూరు మండల కేంద్రం శ్రీశైలం జాతీయ రహదారిలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహ, మాజీ ఎంపీటీసీ కొమ్మగళ్ల జంగయ్య, రాములు, కె.నర్సింహ, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 29) ःరోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై ప్రదీప్ తెలిపిన వివరాల ప్రకారం....పామెన గ్రామానికి చెందిన మాచన్‌పల్లి పెంటయ్య ఈనెల 27న అదే గ్రామానికి చెందిన బర్కని క్రిష్ణతో కలిసి టీవీఎస్ ఎక్సెల్(టీఎస్34జీ5463)పై షాబాద్ చౌరస్తా సమీపంలో రోడ్డు దాటుతుండగా షాబాద్ నుండి చేవెళ్లకు వస్తున్న యూనిక్రాన్ బైక్ (టీఎస్07హెచ్ఎఫ్6252)ను అజాగ్రత్త నడుపుతూ టీవీఎస్ వాహనాన్ని డీకొట్టడంతో క్రిష్ణ, బాలయ్యకు తీవ్రగాయాలయ్యాయి. గాయాలైన వారిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న బాలయ్య శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బోడుప్పల్ కార్పొరేషన్‌లో నెగ్గిన అవిశ్వాసం

- హస్తగతమైన బోడుప్పల్ కార్పొరేషన్
- త్వరలో నూతన మేయర్ ఎన్నిక..
- పెండింగ్‌లో డిప్యూటీ మేయర్ పదవి
- నత్త నడక పాలనకి తెర పడింది



మీడియాతో మాట్లాడుతున్న వజ్రేష్ యాదవ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 29)ః బోడుప్పల్ నగర మేయర్, డిప్యూటీ మేయర్లపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందింది. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాలులో కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బలనిరూపణ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్లపై కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు గత రెండు నెలల క్రితం అవిశ్వాస తీర్మానం నోటీసును మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి అందజేసిన విషయం విధితమే. ఈనెల మొదటి వారంలో అవిశ్వాసంపై బలనిరూపణ సమావేశం జరగాల్సి ఉన్నా వాయిదా పడగా చివరకు శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

తీర్మానానికి అనుకూలంగా 22 మంది కార్పొరేటర్లు మద్దతు పలికారు. మిగిలిన ఆరుగురు సభ్యులు సమావేశానికి గైర్హాజరయ్యారు. బోడుప్పల్ నగర పాలక సంస్థలో మొత్తం 28 డివిజన్లు ఉండగా అందులో 14 బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడింటిలో, బీజేపీ-2, ఇండిపెండెంట్లు ఐదుగురు కార్పొరేటర్లు గెలుపొందారు. నాలుగున్నర ఏళ్ళ పాటు సామల బుచ్చిరెడ్డి మేయర్గా, కొత్త లక్ష్మి రవి గౌడ్ డిప్యూటీ మేయర్గా కొనసాగగా మెజారిటీ కార్పొరేటర్లు ప్రతిపాదించిన అవిశ్వాసంతో తమ పదవులను కోల్పోవాల్సి వచ్చింది. సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు మాట్లాడుతూ ఇక బోడుప్పల్కు మంచి రోజులు వచ్చాయని వ్యాఖ్యానించారు. నాల్గున్నరేళ్ళ పాలనలో నగరం అభివృద్ధికి నోచుకోకుండా భ్రష్టు పట్టిందని ఆరోపించారు. ఇకపై అభివృద్ధిలో నగరం పరుగులు పెడుతుందన్నారు. కాగా బోడుప్పల్ మలి మేయర్గా కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసినట్లు తెలిపారు. డిప్యూటీ మేయర్ను ఇంకా ఖరారు చేయలేదని, త్వరలో జరిగే సమావేశంలో అధిష్టానం నిర్ణయిస్తుందని వివరించారు.

# రైతులకు మెరుగైన సేవచేయడమే మా లక్ష్యం

- పెద్దేముల్ ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడి
- నిజమైన రైతుకే రైతు బంధు పథకం అమలు చేయాలి.
- 10 ఎకరాల లోపు ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా పథకం అందించాలి.
- 2018 జనవరిలో తీసుకున్న రైతులకు....రుణమాఫీ వర్తింపు చేయాలి.
- రైతు బంధు పై రైతులతో అభిప్రాయ సేకరణ...



.సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్దన్ రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జూన్29)ఃరైతులకు మెరుగైన సేవలు అందిస్తామని, ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే తమ ధ్యేయమని ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి, ఆధ్వర్యంలో జిల్లా సహకార సంఘం అధికారి ఈశ్వరయ్య, అసిస్టెంట్ రిజిస్టర్ అధికారి చంద్రయ్య, తాండూర్ డివిజన్ వ్యవసాయ అధికారి



సమావేశంలో పాల్గొన్న రైతులు.

రుద్ర మూర్తి, ఏవో నసిరుద్దీన్ సమక్షంలో రైతుబంధు పై రైతుల అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. రైతులు నరేష్ రెడ్డి, నల్లా వెంకట్ రెడ్డి, సంజీవయ్య గౌడ్, కిష్టప్ప,నగేష్ తదితరులు రైతులు రైతుబంధు పై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బీడు భూములు, వెంచర్లు, ఫామ్ హౌస్ రైతులకు రైతుబంధు పథకం అమలు చేయరాదని, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, పారిశ్రామిక వ్యాపార రైతులకు, కమర్షియల్ వెంచర్ పట్టా రైతులకు, కౌలు రైతులకు రైతు బంధు పథకానికి, అనర్హులుగా ప్రకటించాలని,అభిప్రాయం వ్యక్తం చేశారు. 10 ఎకరా లోపు ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2018 జనవరిలో రైతులు తీసుకున్న రుణాలకు..రుణమాఫీని వర్తింపు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు,రైతుబంధు పథకం అభిప్రాయాల సేకరణ నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని జిల్లా సహకార సంఘం అధికారి ఈశ్వరయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గేమ్యా, పద్మమ్మ, గోపాల్, సొసైటీ మేనేజర్ మురళి గౌడ్,సొసైటీ సిబ్బంది ప్రవీణ్, ఫయాజ్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణీ, ప్రజావాణి పెండింగ్ దరకాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- నవీన్ మిట్టల్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ నూ స్ (జూన్ 29)ః చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ ఏ) ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా ధరణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, ధరణి దరఖాస్తులు ఇప్పటివరకు పూర్తైనవి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కార చర్యలపై కలెక్టర్లతో ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. నిర్వహించిన సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు, మండలాల వారీగా వచ్చిన ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, వివిధ మాడ్యూళ్లు, ఇతర అంశాలు కలెక్టర్ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులకు... ధరణి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. మిగిలిపోయిన ధరణి, ప్రజావాణి పెండింగ్‌లో దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి, సకాలంలో వేగ వంతం చేసి, వారంలోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, ఈ దరఖాస్తు ప్రక్రియలో సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లను స్పష్టంగా అప్ లోడ్ చేయడం, పెండింగ్ దరఖాస్తుల డేటా కరెక్షన్లు, కోర్టు కేసులు, సక్సెషన్, మ్యుటేషన్, ఇతర మాధ్యమాలను పరిష్కరించడం, వెంటనే డిస్పోజ్ చేయాలని సూచించారు.

# నిండు గర్భిణినికి రక్త దానం చేసిన డాక్టర్ సంపత్ కుమార్

- 158వ సారి రక్త దానం చేసిన డాక్టర్



తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 29)ః తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇన డాక్టర్ సంపత్ కుమార్ శనివారం నాడు ఒక నిండు గర్భిణిని కి రక్త దానం చేశారు రక్త దానం చేయడంలో ఎప్పుడు ముందు ఉండే డాక్టర్ సంపత్ కుమార్ మరో సరి ముందుకు వచ్చి రక్త దానం చేసి మంచి తనాన్ని చాటుకున్నారు డాక్టర్ సంపత్ కుమార్ ఇప్పటికే 158సార్లు రక్త దానం చేశారు తాండూరు పట్టణంలోనీ ఏం. సి. హెచ్. ఆస్పత్రిలో ఉన్నా కొడంగల్ మండలము దౌల్తబాద్ కు చెందిన హర్షిత అనే గర్భిణికి రక్తం అవసరం కావడంతో స్వయంగా సంపత్ కుమార్ వెళ్లి రక్త దానం చేశారు డాక్టర్ సంపత్ రక్త దానం చేయడంతో హర్షిత కుటుంబ సభ్యులు, పలువురు డాక్టర్స్ అభినందించారు ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ రక్త దానం చేయడంలో తాను ఎప్పుడు ముందు ఉంటానని ఆయన చెప్పారు ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడానికి ముందుకు రావాలి అని ఆయన కోరారు.

# హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ రవిగౌడ్

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 29)ః మండలం బిచ్చల గ్రామంలో ఈనెల 12వ తేదీన జరిగిన మర్డర్ కేస్ బిచ్చల గ్రామం చెందిన కొరిడే రేణుక భర్త అశోక్ (36) సంవత్సరాలు కులం ఈడిగి, బదిగే అనిల్ తండ్రి చంద్రప్ప (27) కులం ముదిరాజ్ సుమారు ఆరు నెలల నుండి అక్రమ సంబంధం పెట్టుకుని రేణుక తన భర్త కోరిడే అశోక్ హైదరాబాద్ తన వస్తువులను అమ్ముకొని వచ్చిన డబ్బులను తన భార్య పిల్లలను పోషించేవాడు. సుమారు ఐదు నెలల నుండి అశోక్ హైదరాబాద్ నుండి తన ఇంటికి వచ్చి అప్పటి నుండి ఇక్కడే ఉండగా రేణుక,అనిల్‌కు మధ్య ఉన్న అక్రమ సంబంధం విషయంలో అశోక్ ఇక్కడే ఉండడంతో వారికి ఇబ్బంది ఏర్పడగా అశోక్ అడ్డు తొలగించుకుంటే వారి అక్రమ సంబంధానికి ఎవరు అడ్డు ఉండరని 12- 6 -2004 నాడు రాత్రి అశోక్ తన ఇంట్లో పడుకొని ఉండగా మధ్య రాత్రి సమయంలో రేణుక అనిల్ లు ఇద్దరు కలిసి అశోక్ గొంతు పిసికి చంపి ఎవరికి అనుమానం రానట్లు మరుసటి రోజు ఉదయం అశోక్ మద్యం సేవించి ఎక్కువ తాగి చనిపోయినాడని నమ్మించి 13-06-2024 నాడు అందరి సమక్షంలో అంత్యక్రియలు చేశారు. తరువా అశోక్ అన్న కోరిడే నరసింహులుకు తన తమ్ముడి చావుపై అనుమానం కలిగి తేది 18-6- 2024 నాడు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరపగా కోరిడే రేణుక, అనిల్ ఇద్దరు వారి ఆక్రమ సంబంధం విషయంలో అడ్డ తొలగించుకోవడానికి అశోక్ ను చంపగా వారిని పోలీసులు పట్టుకొని వారిపై మర్డర్ కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపమని ఎస్ఐ రవిగౌడ్ సిఐ తెలిపారు.

# పిఎస్‌ఎచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలి

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 29)ః గతంలో ప్రభుత్వం అసెంబ్లీలో మాట ఇచ్చిన ప్రకారం ఇదే పదోన్నతుల్లో 4590 పిఎచ్‌ఎంసి పోస్టులు మంజూరు చేసి సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతుల కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో పి ఆర్ టి యు టి ఎస్ దోమ మండల అధ్యక్షులు ఆర్.కేశవులు ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. పండిట్, పీఈటీల అప్గ్రేడేషన్ విషయంలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాట ఇచ్చి నేడు వాటి గురించి మాట్లాడక పోవడం శోచనీయం. ఇచ్చిన మాట ప్రకారం ఇదే పదోన్నతులో పిఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి అన్యాయానికి గురికాబడిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయగలరని ప్రభుత్వాన్ని కోరారు.

# అందరివాడు ఎంపిడిఓ ఆంజనేయులు

▶▶ ప్రజలకు, ప్రభుత్వానికి తక్షణ సేవలు ▶▶ ఎంపిడిఓ ఆంజనేయులు పదవి విరమణ వీడ్కోలు ▶▶ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూన్ 29 ) : అందరివాడు ఎంపిడిఓ ఆంజనేయులు ప్రజలకు, ప్రభుత్వానికి తక్షణ సేవలు అందించే తత్వం కలవారు అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం కొందుర్గు మండల కేంద్రం జిఎం పటేల్ ఫంక్షన్ హాల్‌లో ఎంపిపి పోతురాజు జంగయ్య ఆద్వర్యంలో ఎంపిడిఓ డాక్టర్ ఆంజనేయులు పదవి విరమణ సన్మానకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిధిగా ఎమ్మెల్యే హాజరయ్యారై మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవలు చేసే అధికారి ఎంపిడిఓ డాక్టర్ ఆంజనేయులు అని పేర్కొన్నారు. ఆయన నిరంతర కష్టపడే స్వబావం కలిగిన వ్యక్తి అని అన్నారు. ప్రభుత్వ ప్రవేశ పెట్టిన పంచాయితిరాజ్ చట్టం పై పట్టున్న అధికారి ఆంజనేయులు అని ప్రసంగించారు. ప్రభుత్వ పని తీరులో చాకచక్యంగా విధులు నిర్వహిస్తారని అన్నారు. ఏనోట విన్న ఆంజనేయులు అని వినిపిస్తుందన్నారు. నీ సేవలు మరువలేనివి అని, ఎంపిడిఓ ఆంజనేయులును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతి నిధులు పాత్రికేయులు సర్పంచులు, ఎంపిటిపిలు, ఎంపిడిఓ డాక్టర్ ఆంజనేయులును పూలమాల, శాలువతో భారీ ఎత్తున వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. జడ్పిసీఇఓ కృష్ణారెడ్డి, డిప్యూటి సిఈఓ రంగారావు, రాష్ట్ర పంచాయితి సంఘం కార్యదర్శి, ఎంపిడిఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్తయ్య, షాద్‌నగర్ డివిల్పిఓ మల్లారెడ్డి,ఎమ్మార్వో రమేష్‌కుమార్, ఎంపిడిఓ మహేశ్‌బాబు, ఎంపిఓ లాలయ్య, పంచాయితి కార్యదర్శులు వివిద శాఖల అధికారులు ప్రజా ప్రతి నిధులు పాల్గోన్నారు

ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

డాక్టర్ ఎంపిడిఓ ఆంజనేయులు పదవి విరమణ వీడ్కోలు సమావేశ కార్యక్రమానికి ఎమ్మెల్సి నవీన్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరయ్యారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులు మంచి గుర్తింపులతో సేవలందించిన పదవీ విరమణ పొందడం తప్పనిసరి అని అన్నారు. ఎంపిడిఓ ఆంజనేయులు శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి రాజేష్‌పటేల్ జడ్పివైస్ చైర్మన్ ఈట గణేశ్, రామకృష్ణ, ఎంపిటిసి మణేమ్మ, సర్పంచులు, ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గోన్నారు.

# నీటి ఎద్దటి నివారణ తక్షణ చర్యలు చేపట్టాలి



**పంచాయతీ కార్యదర్శులతో సమావేశం - ఎంపీపీ కొప్పు సుకన్య భాష**

యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 29): గ్రామపంచాయతీ లలో నీటి ఎద్దడి నివారణ తక్షణ చర్యలు తీసుకోవాలని యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు మంచినీటి కనెక్షన్స్ ఇవ్వాలని, వాటి పూర్తి బాధ్యత మిషన్ బాగీరత అధికారులు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులతో పాటు స్పెషల్ ఆఫీసర్లు సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల మీద దృష్టి సారించాలని సమీక్షలో ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా కొంతమంది సెక్రటరీలకు గ్రామపంచాయతీలో వాటర్ సమస్య, వివిధ సమస్యల పైన అవగాహన లేదని మండలాధికారుల సమక్షంలో చెప్పడం జరిగింది. ఇప్పటికైనా కార్యదర్శులు గ్రామపంచాయతీలపైన అవగాహన పెంచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేందర్ రెడ్డి ఎంపీవో శ్రీలత, మిషన్ బాగీరథ మండల అధికారులు, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్స్, పంచాయితీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# యాదయ్య కుటుంబానికి అండగా ఉంటాం

**- ఏసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 29): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముద్విన్ మాజీ సర్పంచ్ ఈర్లపల్లి యాదయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఏఐసీసీ కార్యదర్శి, సిడబ్ల్యుసిప్రత్యేక ఆహ్వానితులు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. యాదయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ సర్పంచ్ యాదయ్య కుటుంబాన్ని శనివారం వంశీచంద్‌రెడ్డి పరామర్శించారు. యాదయ్య భార్య సువర్ణ, కుమారులు జగన్, హర్షవర్ధన్, తల్లి మైసమ్మలను ఓదార్చారు. అనంతరం యాదయ్య చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. యాదయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి, ముదివెన్ గ్రామానికి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. యాదయ్య మృతి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని విచారణ వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాదయ్య కుటుంబానికి ప్రభుత్వపరంగా తగిన సాయం అందేలా చూస్తానని వంశీచంద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మముదిరాజ్, ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నేనావత్ బిక్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు కృష్ణ, అశోక్, శంకర్, జహంగీర్‌బాబా, చేగూరి వెంకటేష్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కేతావత్ హిరాసింగ్, మాజీ ఎంపిటిసి గురిగల్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

# డి.ఎస్ మృతిపట్ల కడ్తాల్‌లో కాంగ్రెస్ నాయకుల సంతాపం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 29): మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత ధర్మపురి శ్రీనివాస్ మృతిపట్ల శనివారం కడ్తాల్ మండల కేంద్రంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈసందర్భంగా స్థానిక శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన డి.ఎస్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయంలో ధర్మపురి శ్రీనివాస్ శాసనసభ్యులుగా, పిసిసి అధ్యక్షులుగా, మంత్రిగా ప్రజాభ్యుధయానికి ఎనలేని కృషచేసినట్లు కొనియాడారు. ఆయన చేసిన సేవలు తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉండిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండి జహంగీర్‌బాబా, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు చేగూరి వెంకటేష్, బీక్య నాయక్, బ్రహ్మ చారి, జహంగీర్ అలీ, సురేందర్ రెడ్డి, నరేందర్, బాలరాజు, మల్లయ్య, బుచ్చయ్య, తులసీరాం, భరత్ యాదవ్, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం లింగం యాదవ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 29) : తెంగాణ ప్రభూత్వం ఇటీవల రైతు భంధు నిధులు విడదల చేసిన సందర్బంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల్‌గూడ మాజీ సర్పంచ్ లింగం యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. జూలై ఆగస్టులో పూర్తిగా 2 లక్షల ఋణ మాఫీ చేస్తానని ముఖ్యమంత్రి ప్రటించడంపై రైతులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు. సకాలంలో ఋణ మాఫీ చేస్తే రైతులు సంతోషంగా వుంటారని ఈసందర్బంగా లింగం యాదవ్ అన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పారీట రైతుల పక్షపాతిగానే వున్నది అందుకు గత కాంగ్రెస్ పాలనలో రైతులను లబ్ది జరిగినంత ఎప్పుడు జరుగలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ రైతాంగానికి లబ్ది జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చొరవ సీసుకుని కొత్వాల్‌గూడ రైతుల సమస్య ఇక్కడి భూములకు పట్టాలు రాక ఎనిమీ ప్రాపర్టీ నుండి విముక్తి కల్గించాలని లింగం యాదవ్ ఈ సందర్బంగా అన్నారు.

## విమానాశ్రయంలో ఆర్డీఐ అధికారుల తనిఖీలు పట్టుబడ్డ విదేశి కరెన్సీ





శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 29) : శంషాబాద్ విమానాశ్రంలో ఆర్డీఐ అధికారులు తనిఖీలు నిర్వహించారు. 67, 11,250 రూపాయల విలువగల విదేశీ కరెన్సీని స్వాదీనం చేసుకున్నారు. హైదరాబాద్ నుండి దుబాయ్ వెళ్లాల్సిన ఒక ప్రయాణికుని బ్యాగ్‌ని తనిఖీ చేయగా అతని వద్ద అక్రమంగా తరళిస్తున్న 67,11,250 రూపాయల విలువ గల అమెరికన్ డారల్లను అతని వద్ద నుండి స్వాదీనం చేసుకున్నారు. ఆ ప్రయానికున్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు ఆర్డీఐ అధికారులు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే రాజీనామా చేయాలి

**-బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్**

**-బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్**



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 29) :బీఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కాలె యాదయ్య తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఓట్లేసి గెలిపించిన ప్రజలకు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ రెండు సార్లు టికెటు ఇచ్చి ఎమ్మెల్యేను చేసిందని, కష్టకాలంలో ఉన్న పార్టీని వీడి అధికార పార్టీలో చేరడం సిగ్గుచేటాన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతుందని, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను, నాయకులను బ్లాక్‌మెయిల్ చేస్తూ ఇబ్బందులకు గురి చేసి లొంగదీసుకుంటుందన్నారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసి కేవలం రాజకీయలు మాత్రమే చేస్తుందని ఆరోపించారు. ప్రజాప్రభుత్వం, ప్రజాపాలన అంటూ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకులు లక్ష్మినర్సింహ్మారెడ్డి, పుప్పాల రాజు, రాకేష్, సందీప్‌రెడ్డి, ఉదయ్‌కిరణ్, పృధ్వి, యాజాస్, ఆశోక్, అంజి తదితరులు ఉన్నారు.

## నేడు యాచారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం - చైర్మన్ రాజేందర్ రెడ్డి



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 29): నేడు యాచారం ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం రైతు వేదిక లో సమావేశం ఏర్పాటు చేయనట్లు పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుబంధు, రైతులకు లోన్లు, రుణాల మీద చర్చ కొనసాగుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ఉంటుందని, రైతులు, ప్రజా ప్తినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# సూర్యా ఎఫెక్ట్



.కుంటను పరిశీలిస్తున్న ఏఈ నవీన్.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జూన్29)ఃశుక్రవారం సూర్య దిన పత్రికలో (కలెక్టర్ ఆదేశించిన పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు )అన్న శీర్షిక తో ప్రచురితమైన సూర్య కథనానికి ఎట్టకేలకు ఇరిగేషన్ అధికారులు స్పందించారు.శనివారం రోజు

- నాగిరెడ్డి కుంటను సందర్శించిన ఇరిగేషన్ ఏఈ నవీన్...
- చెరువు కట్టను తవ్విన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

ఇరిగేషన్ ఏఈ నవీన్ నాగిరెడ్డి కుంటను సందర్శించి చెరువు కట్టను ధ్వంసం చేసిన తీరును, చెరువు కట్టకు ఉన్న బండ రాళ్ళను తొలగించి ఒకదగ్గర కుప్పగా పోసి, తన పొలం చుట్టూ ప్రహరీ గోడను నిర్మించుకుంటున్న వ్యక్తి జనగాం గ్రామానికి చెందిన విజయ్ కుమార్ గా గుర్తించి ఇరిగేషన్ చట్టం ప్రకారం ఆ వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే ఆ వ్యక్తికి ఫోన్ చేయగా సదరు వ్యక్తి ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. కావున పోలీసులు ఆ వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఇరిగేషన్ ఏఈ వెంట వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ ఉన్నారు.



కుంటను ధ్వంసం చేసిన వ్యక్తిపై పిఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న ఏఈ నవీన్.

## జిల్లా కలెక్టర్‌ను మార్యదపూర్వకంగా కలిసిన ఎస్పీ కె.నారాయణ రెడ్డి



కలెక్టర్‌కి బొకే అందజేస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్29)ఃవికారాబాద్ జిల్లా కొత్త ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కె.నారాయణ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా కలెక్టర్‌కు ఎస్పీ బొకే అందజేశారు.

## ద్విచక్రవాహనం ఢీ..వ్యక్తి మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కవిటి బందెప్ప (ఫైల్)

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 29): ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలో జరిగింది. కొడంగల్ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్ తెలిపిన వివరాల మేరకు..అంగడిరైచూర్ గ్రామానికి చెందిన కవిటి బందెప్ప (50) పని నిమిత్తం దౌల్తాబాద్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో సొంత గ్రామానికి వస్తుండగా అంగడిరైచూర్ గేటు సమీపంలో హైదరాబాద్-బీజాపూర్ హైవేలో దాబా దగ్గర కొడంగల్ వైపు నుంచి వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో బందెప్ప రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో గుర్తు తెలియని వాహనంపై నుంచి వెళ్లడంతో బందెప్ప అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై మృతుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్ తెలిపారు. మృతుడు బందెప్పకు 5 మంది కుమార్తెలు ఉన్నారు.

## సాయిచంద్ వర్ధంతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 29): ప్రముఖ జానపద కళాకారుడు, తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సాయిచంద్ మౌర్య వర్ధంతిలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని హస్తినాపూరం జీఎస్ఆర్ కన్వెషన్ హాలులో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డిలతో కలిసి పాల్గొని సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ భూములు కౌలు చేసుకొనుటకు బహిరంగ వేలం

- దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహన అధికారి జి. సుధాకర్



దోమ,మేజర్‌న్యూస్ (జూన్ 29)ః దోమ మండల పరిధిలోని దొంగఎంకే పల్లి గ్రామంలో గల దేవాలయంకు సంబంధించిన భూమి రైతులకు కౌలు చేసుకొనుటకు బహిరంగ వేలం వేస్తున్నారు. 24-07-2024 నుంచి 31-05-2026 వరకు భూమి సాగు చేసుకొనుటకు తేది :2-7-2024 మంగళవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేస్తున్నారు. భూమి సాగుకాలం రెండు సంవత్సరాల కాలపరిమితితో ఉంటుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి జి సుధాకర్ తెలిపారు. ఇట్టి భూమి గూడూరు గ్రామంలో సర్వే నెంబర్ 66. (14ఎకరాలు) సర్వేనెంబర్ 135 (10 ఎకరాల 32 గుంటలు) సర్వేనెంబర్ 173 (20 ఎకరాల 17 గుంటలు) సర్వే నెంబర్ 174 (38 గుంటలు) ఉందని జి సుధాకర్ తెలిపారు ఇట్టి వేలంకు పదివేల రూపాయలు డిపాజిట్ చేయవలసి ఉంది అని తెలిపారు. సకాలంలో విచ్చేసి వేలంలో పాల్గొనాలని కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

## క్వాలిటీ ఫుడ్‌ను అందించాలి

- రెస్టారెండ్‌లో ఆకస్మిక తనిఖీ
నిర్వహించిన మున్సిపల్ కమిషనర్



**ఎస్‌వీఆర్ రెస్టారెంట్‌లో కిచెన్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్**

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 29): రెస్టారెంట్‌లు, హోటళ్లలో కస్టమర్‌లకు క్వాలిటీ ఫుడ్‌ను అందించాలని కొడంగల్ మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ సూచించారు. శనివారం కొడంగల్ శివారులోని యాద్గీర్ రోడ్డులో గల ఎస్‌వీఆర్ రెస్టారెంట్‌ను ఆయన మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్‌లో ఆపరిశుభ్రంగా ఉండటం, ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన చికెన్‌తో పాటు కుళ్లిన టమాటలు తదితర వాటిని గుర్తించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే చర్యలు తప్పవన్నారు. ప్రజలకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిశుభ్రత పాటించాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు వాడితే చర్యలు తీసుకుంటామన్నారు. కిచెన్‌లో పని చేసే వారందరు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. రెస్టారెంట్‌ను అనుమతులు లేకుండా కొనసాగించడం సరైంది కాదన్నారు. రెండు రోజుల్లో ఫుడ్ ఇన్‌స్పెక్షన్ అధికారులతో కలిసి కొడంగల్ మున్సిపల్ పరిధిలోని అన్నీ హోటళ్లు, రెస్టారెంట్‌లు, దాబాల్లో తనిఖీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## ఎన్కతల చిన్న చెరువు రీ సర్వే



సర్వే చేస్తున్న దృశ్యం

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జూన్ 29)ః మండల పరిధిలోని ఎన్కతల చిన్న చెరువుకు సంబంధించిన భూమి 17-32 గుంటలు సమానంగా ఉందని ఇరిగేషన్ శాఖ వారు ధ్రువీకరించారు. మోమిన్ పేట మండల పరిధిలోని ఎన్కతల గ్రామ పరిధిలోని చిన్న చెరువును గ్రామస్తుల ఫిర్యాదు మేరకు శనివారం సర్వే నిర్వహించగా చిన్న చెరువుకు సంబంధించిన భూమి విస్తీర్ణం 17.32 గుంటలు భూమి ఉందని గతంలో ఇరిగేషన్ శాఖ అధికారులు సైతం అంగీకరించారు. ఇదిలా ఉండగా శనివారం సర్వే చేయగా15 గుంటల భూమి కబ్జాకు గురైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. 171, 214 సర్వే నంబర్లో 15 గుంటలు అన్యక్రాంతము అయినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్వేలో సర్వేయర్ మహమ్మద్ గౌస్ ఆర్ఐ రాజు గ్రామస్తుల పాల్గొనగా భూ యజమాని వివరణ కోరగా2014 లో 16 ఎకరాల భూమి కొనుగోలు చేశానని రాజు సుధీర్ రాజు వినీత్ రాజు కొనుగోలు చేసినట్లు తెలిపారు. అప్పటినుండి కోర్టు ద్వారా శాశ్వత ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చారని దీంతోపాటు ఇరిగేషన్ శాఖ వారు చెరువు భూమి ఎక్కడ కబ్జాకు గురి కాలేదని విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వినీత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ స్థావరాలపై ఆబ్కారీ పోలీసుల దాడులు



నాటుసారా స్థావరాలను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జూన్29)ఃవికారాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ భాస్కర్ గౌడ్ ఆదేశానుసారం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆర్ఆర్ జోన్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ జీవన్ కిరణ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పాషాపూర్ తండా, రామ్ సింగ్ తండా, ఓమ్లా నాయక్ తండాలలో నాటు సారాయి తయారు చేసే స్థా వరాలపై దాడులు చేసి, నాటు సారాయికి ఉపయోగించే (600) లీటర్ల పులియబెట్టిన బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.అదే విధంగా పానకాన్ని నిలువ ఉంచిన ముగ్గురు వ్యక్తులపై ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం పాషాపూర్‌తాండకు చెందిన రాథోడ్ రాములు,కిషన్,ఓమ్లానాయక్‌తాండకు చెందిన రాథోడ్ సుభాష్‌లపై కేసులు నమోదు చేశారు.ఈ దాడుల్లో తాండూరు ఎక్సైజ్ సీఐ,వికారాబాద్ డిటిఎఫ్ అధికారులున్నారు.

# కాంగ్రెస్ నాయకుడు లక్ష్మారెడ్డికి ఏఐసిసి కార్యదర్శి వంశీచందర్‌రెడ్డి నివాళి

- అప్పారెడ్డిపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గౌరవరం లక్ష్మారెడ్డి మృతి
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.కె.ఆర్, జడ్‌పిటిసి జి.పిఆర్, ఎంపిపి కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబీకులకు వంశీచంద్‌రెడ్డి ఓదార్పు



:లక్ష్మారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఏఐసిసి కార్యదర్శి



కాంగ్రెస్ నాయకుడి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు, జడ్‌పిటిసి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 29):మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌరవరం లక్ష్మారెడ్డి అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఆలిండియా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి శనివారం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చేరుకొని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి , మాజీ సర్పంచ్‌లు తోట చంద్రయ్యయాదవ్, పల్లేటి జంగమ్మయాదయ్య, గౌరవరం విష్ణువర్ధన్‌రెడ్డి, తాజా మాజీ గ్రామకోఆప్షన్ సభ్యులు కాస సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులతో కలిసి లక్ష్మారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబీకులను ఓదార్చి అధైర్యపడవద్దు అండగా కాంగ్రెస్ పార్టీ ఉందని భరోసానిచ్చారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో కాంగ్రెస్ శ్రేణులు, మృతుడి బంధువులు, కుటుంబీకులు, గ్రామస్థులు లక్ష్మారెడ్డికి కడసారి వీడ్కోలు పలికారు. లక్ష్మారెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నవారిలో గుడితాండ తాజా మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, సుప్రింకోర్టు న్యాయవాది ఉడుతల జగన్‌గౌడ్, అప్పారెడ్డిపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ ఉడుతల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు మైబు, ఉడుతల యాదయ్య, వెంకటయ్య, దశరథం తదితరులు ఉన్నారు.:

# నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో గొంతు కోసి యువకుడి హత్య



ఘటన స్థలం వద్ద మృతదేహం

గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 29) : గొంతుపై కత్తితో దాడి చేసి ఓ ఇంజనీర్‌ను హత్య చేసిన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోల్కొండ ఛోటా బజార్‌కు చెందిన ఇజాయత్ అలీ(31). దుబాయ్‌లో ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. కాగా గత 20 రోజుల క్రితమే అలీ దుబాయ్ నుంచి నగరానికి వచ్చాడు. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఇజాయత్ అలీని కిడ్నాప్ చేసి నార్సింగి పరిధిలోని నిర్మానుష్యంగా ఉండే మంచిరేవుల గ్రీన్‌ల్యాండ్స్ వెంచర్ వద్దకు ఓ కారులో ఇజాయత్ అలీ ఇద్దరు యువకులు, ఓ మహిళ తో కలిసి వచ్చాడు. కాగా వారి మధ్య వివాదం చెలరేగడంతో కారులో వచ్చిన ఇద్దరు యువకులు ఇజాయత్ అలీని గొంతుపై కత్తితో దాడి చేశారు. దీంతో ఇజాయత్ అలీ మృతి చెందాడు.

షయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇజయాత్ అలీ మృతదేహంతో పాటు ఓ కారు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్ టీం సహకారంతో దర్యాప్తు చేస్తున్నారు.



ఇజాయత్ అలీ (ఫైల్)

# సీఎంఆర్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ధర్నా




మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 29) :మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని కేఎల్ఆర్ వెంచర్లో నూతనంగా నిర్మించిన సీఎంఆర్ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్, టై, బెల్టులు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి అక్రమంగా దోపిడీ చేస్తున్న సీఎంఆర్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా చేశారు. సీఎంఆర్ పాఠశాలలో పుస్తకాలకు, విద్యార్థుల యునిపామ్, టై, బెల్టు అమ్ముతున్నారని మండల విద్యాధికారినికి ఫోన్ చేస్తే మండల విద్యాధికారిని కార్యాలయం నుంచి సీఆర్పీ మల్లేష్ వచ్చి పుస్తకాలు, యూనిఫామ్, టై, బెల్టులు విక్రయిస్తున్న గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ మేడ్చల్ పట్టణంలో ఉన్న సీఎంఆర్ పాఠశాలలో పుస్తకాలు, యూనిఫామ్, టై, బెల్టులు అమ్ముతూ విద్యార్థుల




తల్లిదండ్రులు దగ్గర నుండి అడ్డగోలుగా దోపిడి చేస్తున్న సీఎంఆర్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డీఈవో ఇచ్చిన సర్కిలర్ ను బేకాతర చేస్తూ పాఠశాలలోనే పుస్తకాలు అమ్ముతూ అధిక డబ్బులు వసూలు చేస్తున్న సీఎంఆర్ పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా శాఖ అధికారులు ఇచ్చిన సర్క్యులర్ పేపర్ ప్రకటనకే పరిమితమైందని ఆరోపించారు. ఏ ఒక్క ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వాటిని పాటించట్లేదని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలపై విద్య అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర నుండి పుస్తకాలు, యూనిఫామ్, టై, బెల్టు అమ్ముతూ ఫీజుల రూపంలో అనేక దోపిడీ చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న విద్యాధికారులు పుస్తకాలు, యూనిఫామ్ పాఠశాలలో అమ్ముతున్నారంటే కూడా సరిగా స్పందించలేరని విమర్శించారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో చేసే దోపిడీకి విద్య అధికారులు కూడా సహకరిస్తున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థల దోపిడి అరికట్టడం కోసం విద్య అధికారుల పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మండల కార్యదర్శి కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్, బాలకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ వేముల రాములు సేవలు అభినందనీయం ఈటల రాజేందర్



గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం కమిషనర్ వేముల రాములును శాలువా కప్పి సన్మానిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్

లిమేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 29) : మేడ్చల్ మండలంలోని గుండ్లపోచంపల్లి పురపాలక కమిషనర్ వేముల రాములు సేవలు అభినందనీయమని మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కమిషనర్ వేముల రాములు పదవి విరమణ కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొని కమిషనర్ వేముల రాములు దంపతులకు శాలువా కప్పి పదవి విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కమిషనర్ రాములు కరీంనగర్ పురపాలక సంఘం పరిధిలో పని చేసినప్పటి నుంచి తనకు తెలుసని విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేశారని గుర్తు చేశారు. ఏ పురపాలక సంఘం కమిషనర్ గా పనిచేసేటప్పటికీ ఆ పురపాలక సంఘం అభివృద్ధికి వేముల రాములు ఎంతో కృషి చేశారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం వేముల రాములు తన శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం చైర్మన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలో కమిషనర్ రాములు ప్రజలకు చేసిన సేవలు అమోఘమని, రెండేళ్లలో గుండ్లపోచంపల్లి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రాములు దంపతులను పురపాలక సంఘం చైర్మన్ మద్దుల లక్ష్మిశ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ నేత మద్దుల శ్రీనివాస్ రెడ్డిలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగానే గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కమిషనర్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి పదవి విరమణ పొందుతున్న కమిషనర్ వేముల రాములను కలిసి పదవి విరమణ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఊట్పల్లిలో నిషేదిత హెరాయన్‌ని పట్టుకున్న పోలీసులు





శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 29) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఊట్పల్లి గ్రామం ఒక నివాసంలో నిషేదిత హెరాయ్‌ని శంషాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు మరో ఐదుగురు పరారీలో వున్నారని పోలీసులు తెలిపారు. పట్టు బడిన హెరాయన్ విలువ 74 లక్షల విలువ వుంటుందని అన్నారు. కేసు నమొదు చేసుకుని ఆ వ్యక్తిని రిమాండ్‌కి తరలించారు.